

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, ఆధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహించడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## XLVII

I. 102. *tarvar ek mûl vin thâ**d**â*

THERE is a strange tree, which stands without roots and bears fruits without blossoming;
It has no branches and no leaves, it is lotus all over.
Two birds sing there; one is the Guru, and the other the disciple:
The disciple chooses the manifold fruits of life and tastes them, and the Guru beholds him in joy.
What Kabîr says is hard to understand: "The bird is beyond seeking, yet it is most clearly visible. The Formless is in the midst of all forms. I sing the glory of forms."

అదొక వింత వృక్షం
మూలాలు లేకుండా నిలుస్తోంది
వికసనాలు లేకుండానే ఫలిస్తోంది
ఆకులూ, కొమ్మలూ లేకుండానే విస్తరిస్తోంది
జంట పక్షులు గానం చేస్తున్నాయి
ఒకటి గురువు, మరొకటి శిష్యుడు
రకరకాల జీవన ఫలాలను కోరి రుచిచూస్తున్నాడు శిష్యుడు
గమనిస్తూ ఆనందిస్తోన్నాడు గురువు
కబీరుకు అర్థంకానిదేమంటే
"అందరాని పక్షి స్పష్టంగా గోచరిస్తోంది
రూపాల నడుమ నిర్గుణ స్వరూపం
సగుణాల కీర్తనలు ఆలాపిస్తోన్నా"

## XLVIII

I. 107. *calat mansâ acal kînhî*

I HAVE stilled my restless mind, and my heart is radiant: for in Thatness I have seen beyond That–ness.
In company I have seen the Comrade Himself.
Living in bondage, I have set myself free: I have broken away from the clutch of all narrowness.
Kabîr says: "I have attained the unattainable, and my heart is coloured with the colour of love."

చంచల మానసాన్ని స్థిరీకరించా

తత్త్వంలో అనంత తత్త్వాన్ని దర్శిస్తూ

నా హృదయం ప్రభాసిస్తోంది

యోగంలో సార్వభౌముణ్ణి దర్శించా

బంధనాలలో జీవిస్తూ

నన్ను నేను విడుదల చేసుకొన్నా

సంకుచితత్త్వాల సంకెళ్ళు ఛేదించుకొన్నా

కబీరు అంటాడు

"పొందలేని దాన్ని పొందా

హృదయం ఆరాధనా వర్ణాన్ని పులుముకొంది"

## XLIX

I. 105. *jo disai, so to hai nâhîn*

THAT which you see is not: and for that which is, you have no words.

Unless you see, you believe not: what is told you you cannot accept.

He who is discerning knows by the word; and the ignorant stands gaping. {p. 96}

Some contemplate the Formless, and others meditate on form: but the wise man knows that Brahma is beyond both.

That beauty of His is not seen of the eye: that metre of His is not heard of the ear.

Kabîr says: "He who has found both love and renunciation never descends to death."

నీవు చూచేదేదీ 'అది' కాదు
'అది' ఏమిటో చెప్పేందుకు మాటలు లేవు
దర్శనమైతే కాని నమ్మిక లేదు
చెప్పినదేదీ అంగీకరించ లేవు
అనుభవమైన వానికే వాక్కు అవగతం
మూర్ఖుడు నోరు వెళ్లబెట్టుకు చూస్తుంటాడు
నిర్గుణాన్ని విచారిస్తూ కొందరు
సగుణాన్ని ధ్యానిస్తూ మరికొందరు
పరబ్రహ్మం రెంటికీ అతీతమని యోగికి అవగతం
'ఆతని' సౌందర్యం కంటితో దర్శనీయం కాదు
శ్రవణేంద్రియం 'అతని' బాణీలు వినలేదు
కబీరు అంటాడు
"ఆరాధననీ ముక్తినీ పొందినవాడు
మృత్యుకుహరంలో పడిపోడు"

## L

I. 126. *muralî bajat akhand sadâye*

THE flute of the Infinite is played without ceasing, and its sound is love:
When love renounces all limits, it reaches truth.
How widely the fragrance spreads! It has no end, nothing stands in its way.
The form of this melody is bright like {p. 97} a million suns: incomparably sounds the vina, the vina of the notes of truth.

అనంతాల వేణువు నిరంతరంగా ప్రేమారవం మీటుతోంది

అవధులనుంచి ముక్తమైన ప్రేమ సత్యానికి చేరువవుతుంది

సుగంధం నలుదిక్కులా ఎలా వ్యాపించిందో?

అంతమే లేదు, దానికి అవరోధమే లేదు

ఈ మాధుర్యపు రూపు కోటి సూర్యకాంతుల వెలుగు

సత్య రాగాల వీణ సాటిలేకుండా ధ్వనిస్తోంది

## LI

I. 129. *sakhiyo, ham hûn bhâî vâlamâsî*

DEAR friend, I am eager to meet my Beloved! My youth has flowered, and the pain of separation from Him troubles my breast.

I am wandering yet in the alleys of knowledge without purpose, but I have received His news in these alleys of knowledge.

I have a letter from my Beloved: in this letter is an unutterable message, and now my fear of death is done away.

Kabîr says: "O my loving friend! I have got for my gift the Deathless One."

సఖా! 'ప్రియుణ్ణి' కలవడానికి ఆతురతతోనున్నా

యవ్వనం వికసించింది, 'అతని' వియోగం హృదయాన్ని బాధిస్తోంది

జ్ఞాన వీధులలో ప్రయోజనం లేకుండా సంచరిస్తున్నా

'అతని' వర్తమానమాజ్ఞాన వీధిలో లభ్యం

'ప్రియుని' లేఖలో వివరింపలేని సందేశం

మృత్యుభయం దూరమైంది

కబీరు అంటాడు

"ప్రియ సఖా! అమృతత్త్వం బహుమతిగా పొందా"

## LII

I. 130. *sâîn vin dard kareje hoy*

WHEN I am parted from my Beloved, my heart is full of misery: I have no comfort in the day, I have no sleep in the night. To whom shall I tell my sorrow?
The night is dark; the hours slip by. Because my Lord is absent, I start up and tremble with fear.
Kabîr says: "Listen, my friend! there is no other satisfaction, save in the encounter with the Beloved."

'ప్రియుని' వీడిన నా హృదయం దుఃఖంలో నిండింది

పగలు సుఖంలేదు, రేయి నిదుర లేదు

నా దీనతను ఎవరికి చెప్పుకోను

రాత్రి చీకటి, గంటలు గడుస్తున్నై

'ప్రభువు' లేనందున భయంతో వణుకుతోన్నా

కబీరు అంటాడు

"విను సఖా! 'ప్రియుని'తో కలియకుంటే తృప్తే లేదు."

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS